శ్రీ చంద్రబాబు నాయుడు గారు,
గౌ. ముఖ్యమంత్రి
అమరావతి, ఆంధ్ర ప్రదేశ్

28th February 2025

సబ్జెక్ట్: సెకి - అదానీ అవినీతి ఒప్పందం రద్దు మూలంగా జరిగే నష్టం

మీరు సెకితో ఒప్పందం రద్దు చేసుకునే విషయంలో ధర్మ సంకటంలో ఉన్నారని ప్రముఖ దినపత్రికలలో వార్త వచ్చింది. రద్దు చేస్తే రూ. 2,900 కోట్ల పెనాల్టీ కట్టాల్సి వస్తుందని పత్రికలూ రాశాయి. [1]

సెకితో ఒప్పందం మూలంగా రాష్ట్రానికి అపారమైన ఆర్థిక నష్టం జరుగుతుంది. దీని మీద ఇప్పటికే చాలా విశ్లేషణ జరిగింది.

సౌర విద్యుత్తు, రాజస్థాన్ నుంచి కాకుండా, మన రాష్ట్రంలో ఉత్పత్తి చేస్తే వచ్చే లాభాలు[2] :

1) మెగావాట్ కు రూ. 42 లక్షల చొప్పున డెవలపర్ రాష్ట్రానికి చార్జీలు చెల్లిస్తారు. రాష్ట్రానికి రూ. 2,940 కోట్ల ఆదాయం వస్తుంది.
2) రూ. 1960 కోట్ల జీఎస్టీ రాష్ట్రానికి వస్తుంది
3) కేంద్రం నుంచి రూ. 1400 కోట్ల మౌలిక సదుపాయాల గ్రాంట్ వస్తుంది.
4) బేసిక్ కస్టమ్స్ డ్యూటీ మీద రూ. 3,500 కోట్లు మిగులుతుంది
5) అనంతపురం లాంటి ప్రాంతాలలో ఉన్న బీడు భూములకు 30 ఏళ్ల పాటు రూ. 30,000 ఎకరానికి చొప్పున 2700 కోట్లు వస్తుంది
6) మెగావాట్ కి ఇద్దరు చొప్పున, 14,000 మందికి ఉపాధి దొరుకుతుంది.
7) ఇది కాక ఈ సోలార్ ప్యానెల్లు 30 ఏళ్ళు పని చేస్తాయి కాబట్టి, చివరి 5 సంవత్సరాలకు గాను అదనంగా 12,500 కోట్లు మిగులుతాయి.

రాజస్థాన్ నుండి కొంటే వచ్చే నష్టాలు:

1. గుజరాత్ సౌర విద్యుత్తు యూనిట్ రూ. 1.99 కే కొనగా, వైసీపీ ప్రభుత్వం 50 పైసలు ఎక్కువగా చెల్లించడానికి ఒప్పుకుంది. దీని మూలంగా పాతికేళ్ల లో జరిగే నష్టం: రూ. 21,250 కోట్లు[3]
2. అంతర్రాష్ట్ర విద్యుత్తు సరఫరా నష్టాలు 3%. పాతికేళ్లలో దీని మూలంగా రూ. 35,000 కోట్ల అదనపు భారం.[4]

**మొత్తం నష్టం రూ. 81,250 కోట్లు మరియు 14000 ఉపాధి అవకాశాలు.**

ఈ ఒప్పందానికి వ్యతిరేకంగా మీ పార్టీ సీనియర్ నాయకులు ప్రస్తుత ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, 2022లో పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ కేసు హై కోర్టులో వేశారు. అందులో ఆయన సెకి-అదానీ ఒప్పందం "illegal, arbitrary" [5] అని చెబుతూ తగిన ఆధారాలు కోర్టుకి సమర్పించారు. ఈ ఒప్పందాన్ని రద్దు చెయ్యమని కోర్టుని ప్రార్థించారు.

అంతే కాకుండా, పయ్యావుల కేశవ్ గారు నవంబర్ 2021లో పత్రికా సమావేశం నిర్వహించి, అదానీ సౌర విద్యుత్తు ధర రు. 2.49 కాదని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలకు ఇది చేరేసరికి రు. 3.50 నుంచి రు. 4.50 అవుతుందని చెప్పారు. ఈ కాంట్రాక్టు అమలు చేస్తే రాష్ట్ర ప్రజల మీద లక్షా ఇరవై వేల కోట్ల రూపాయల అదనపు భారం పడుతుందన్నారు.[6]

జగన్ మోహన్ రెడ్డి గారికి SECI తో అధిక ధరలకు విద్యుత్తు కొనడానికి ఒప్పందం చేసుకున్నందుకు గాను 1750 కోట్ల రూపాయల లంచం ముట్టినట్లు అమెరికా ప్రభుత్వం అభియోగం మోపింది. దానికి సంబంధించిన ప్రాథమిక ఆధారాలను న్యూ యార్క్ జిల్లా కోర్టుకి సమర్పించింది.[7]

రాయిటర్స్ అనే ప్రముఖ అంతర్జాతీయ మీడియా సంస్థ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఉన్న 19 ఫైళ్లలో ఉన్న వివరాలను పరిశీలించింది. దానితోపాటు వివిధ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ప్రస్తుత, రిటైర్డ్ అధికారులతో రాయిటర్స్ గోప్యంగా మాట్లాడింది. ఆ సంస్థ

పరిశోధనలో అప్పటి ప్రభుత్వ పెద్దలు ఆర్థిక శాఖ, ఇంధన శాఖ అధికారుల సూచనలను పెడచెవిన పెట్టి, అదానీకి కాంట్రాక్టు కట్టబెట్టినట్లు రాశారు.[8]

శ్రీలంక, కెన్యా దేశాలు అదానీ ఎనర్జీ సంస్థతో చేసుకున్న ఒప్పందాలను ఇప్పటికే నిలిపివేశాయి. బాంగ్లాదేశ్ కూడా విరమించుకునే ఆలోచనలో ఉంది. [9]

ఇక చివరిగా, United States Securities and Exchange Commission ఫిబ్రవరి 18, 2025న యునైటెడ్ స్టేట్స్ జిల్లా కోర్టుకి, గౌతమ్ అదానీ, సాగర్ అదానీలకు భారత ప్రభుత్వం ద్వారా సమన్లు పంపిస్తున్నామని తెలియజేసింది. [10]

మీరు సెకీ ఒప్పందంలో జరిగిన అవకతవకల గురించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో మాట్లాడుతూ, ఏ ప్రభుత్వమయినా ప్రజలకు జవాబుదారీగా ఉండాలి, ఎవరు తప్పు చేసినా వారి మీద సరైన చర్యలు ఉంటేనే ఇంకొకసారి ఇటువంటి తప్పు జరగకుండా ఉంటుందన్నారు. కానీ ఈ రోజుకీ మీ మాటలు చేతల రూపంలోకి రాలేదు. మాటలగానే మిగిలిపోయాయి.

ఇది నాలుగు కోట్ల ఆంధ్రుల మీద లక్ష కోట్ల రూపాయలకు పైగా అనవసర భారం వేసే దుర్మార్గపు ఒప్పందం. అవినీతితో కూడుకున్న ఏ ఒప్పందమైనా చెల్లదని భారతీయ కాంట్రాక్టు చట్టంలోనే సెక్షన్ 23 స్పష్టంగా చెబుతుంది.

సామాన్యుల నుండి పారిశ్రామికవేత్తల వరకు విద్యుత్ వినియోగదారుల మీద అదనపు భారం మోపబోతున్న ఈ అవినీతి ఒప్పందాన్ని తక్షణమే రద్దు చెయ్యాలి. ఒక వేళ పెనాల్టీ చెల్లించాల్సి వచ్చినా, రాష్ట్రానికి జరిగే ఆర్థిక నష్టంతో పోలిస్తే, ఇది చాలా చిన్న మొత్తం.

సోలార్ విద్యుత్తు మన రాష్ట్రంలో ఉత్పత్తి చేస్తే రాష్ట్రానికి వచ్చే లాభం చాలా ఎక్కువ. డెవెలపర్ చార్జీలు, జీఎస్టి, కేంద్ర గ్రాంటులు, కస్టమ్స్ డ్యూటీలు, భూమి కౌలు, వేల ఉపాధి అవకాశాల ద్వారా జరిగే లాభంతో పోలిస్తే, రూ. 2,900 కోట్ల పెనాల్టీ చాలా తక్కువ.

ఇట్లు,

నలమోతు చక్రవర్తి
సెంటర్ ఫర్ లిబర్టీ
[redacted]

# ANNEXURE

1) 2,900 కోట్ల పెనాల్టీ

2) విద్యుత్తు రాష్ట్రంలో ఉత్పత్తి చేస్తే వచ్చే లాభాలు

3) గుజరాత్ సౌర విద్యుత్తు యూనిట్ రూ. 1.99 కే కొనగా, వైసీపీ ప్రభుత్వం 50 పైసలు ఎక్కువగా చెల్లించడానికి ఒప్పుకుంది. దీని మూలంగా పాతికేళ్ల లో జరిగే నష్టం: రూ. 21,250 కోట్లు

4) అంతర్రాష్ట్ర విద్యుత్తు సరఫరా నష్టాలు 3%. పాతికేళ్లలో దీని మూలంగా రూ. 35,000 కోట్ల అదనపు భారం.

5) పయ్యావుల కేశవ్ హై కోర్టు పిల్ - Illegal, arbitrary

6) యూనిట్ కి రూ. 3.50 నుంచి 4.50, రూ. 1.2 లక్షల కోట్ల నష్టం

7) రూ. 1750 కోట్ల లంచం కోర్టు అఫిడవిట్

8) రాయటర్స్ 19 ఫైళ్లు

9) శ్రీలంక, కెన్యా అదానీ ఒప్పందాల రద్దు. బాంగ్లాదేశ్ రద్దు చేసే ఆలోచన.

10) Feb 18 2025న, US SEC కోర్టుకి సమర్పించిన పత్రం

## 1

# ౭,౯౦౦ కోట్ల పెనాల్టీ



# ‘సెకీ’తో సంకటం

## కరెంటు కొంటే నష్టం.. కొనకుంటే కష్టం

### జగన్ పెట్టిన ఒప్పందపు పితలాటకం

- సౌర విద్యుత్ సరఫరాకు సెకీ సంసిద్ధత
- రాష్ట్ర ప్రభుత్వానికి వరుస లేఖలు
- 2,500 మెగావాట్ల పంపిణీకి రెడీ
- కరెంటు కొనడానికి సిద్ధమా అని ప్రశ్న
- అమలు చేస్తే పాతికేళ్లు జనంపై భారం
- రూ.లక్ష కోట్లకుపైగా చెల్లించాలి
- రద్దు చేసుకుంటే 2,900 కోట్ల ఫైన్
- అదనంగా బేసిక్ కస్టమ్స్ డ్యూటీ
- తేల్చుకోలేక ఇంధన శాఖ సతమతం
- సీఎంతో చర్చించాక బదులిచ్చే యోచన
- వీలింగ్ చార్జీలను మినహాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరే అవకాశం!

వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముందూ వెనుక ఆలోచించకుండా సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ)తో చేసుకున్న 7,000 మెగావాట్ల విద్యుత్ సరఫరా ఒప్పందం ఇప్పుడు రాష్ట్రప్రభుత్వానికి గుదిబండగా మారనుంది. దీని అమలుపై ఇంధన శాఖ తర్జనభర్జన పడుతోంది. అమలు చేస్తే పాతికేళ్లపాటు రాష్ట్ర ప్రజలపై మోయలేనంత భారం పడుతుంది. ఒప్పందాన్ని రద్దు చేసుకుంటే.. యూనిట్ కూడా కొనకుండానే రూ.2,900 కోట్లకు పైగా అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుంది. ఎటూ తేల్చుకోలేక అడకత్తెరలో పోకచెక్కలా ఆ శాఖ నలిగిపోతోంది.

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

రాష్ట్ర ప్రజలపై 25 ఏళ్లు భారం మోపేలా నాటి సీఎం జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం.. ఇప్పుడు రాష్ట్రానికి పెను శాపంగా మారుతోంది. సెకీతో 7,000 మెగావాట్ల విద్యుత్ సరఫరా కోసం ఆయన చేసుకున్న ఒప్పందం కారణంగా ప్రజలపై రూ.లక్ష కోట్లకు పైగానే భారం పడుతుందని ఇంధన రంగ నిపుణులు హెచ్చరించినా ఆయన వినిపించుకోలేదు. వాస్తవానికి ఈ ఒప్పందం చేసుకోకముందు.. దీర్ఘకాలిక విద్యుత్ కొనుగోలు ఒప్పందా(పీపీఏ)లతో ప్రజలపై విపరీతమైన ఆర్థిక భారం పడుతుందని ఆయన వాదించారు. అధికారంలోకి రాగానే అంతకుముందు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రభుత్వం

మిగతా 12వ పేజీలో...

## ౨

# విద్యుత్తు రాష్ట్రంలో ఉత్పత్తి చేస్తే వచ్చే లాభాలు

**7 వేల మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులు ఇక్కడే ఏర్పాటైతే మన రాష్ట్రానికి చేకూరే ప్రయోజనాలు**

- మెగావాట్‌కు రూ. 42 లక్షల చొప్పున డెవలపర్ రాష్ట్ర ప్రభుత్వానికి ఛార్జీలు చెల్లిస్తారు. రాష్ట్రానికి రూ. 2,940 కోట్ల ఆదాయం వస్తుంది.
- డెవలపర్ కట్టే జీఎస్టీలో 6 శాతం నేరుగా రాష్ట్ర ప్రభుత్వానికి వస్తుంది. కేంద్రానికి వెళ్లే 6 శాతంలో  రాష్ట్ర వాటాగా వచ్చేది కూడా కలిపితే అది 7 శాతం ఉంటుంది. అంటే సుమారు రూ. 1,960 కోట్లు వస్తుంది.
- రాష్ట్రంలో సోలార్ పార్కుల్లో మౌలిక వసతుల అభివృద్ధికి మెగావాట్‌కు రూ. 20 లక్షల చొప్పున కేంద్ర ప్రభుత్వం గ్రాంట్‌గా ఇస్తుంది. ఈ లెక్కన రూ. 1,400 కోట్లు వస్తుంది.
- అంతర్రాష్ట్ర ప్రసార నష్టాల భారం ఉండదు. అది సుమారు రూ. 1,400 కోట్లు.
- ఛేంజ్ ఆఫ్ లా కింద బేసిక్ కస్టమ్స్ డ్యూటీ వంటి భారాలు పడవు. అది రూ. 3,500 కోట్లు.
- అనంతపురం వంటి వెనుకబడిన జిల్లాల్లో బీడు భూములకు ఎకరానికి ఏటా రూ. 30 వేల చొప్పున లభిస్తుంది. రైతు పొలంలో కాలు పెట్టాల్సిన అవసరం లేకుండా, పెట్టుబడి లేకుండా రెండేళ్లకు 5 శాతం చొప్పున పెరుగుతూ, 30 ఏళ్లపాటు ఆదాయం వస్తుంది.
- ప్రతి మెగావాట్‌కు ఇద్దరికి చొప్పున.. ఏడు వేల మెగావాట్లకు 14,000 మందికి మందికి ఉపాధి లభిస్తుంది.

**EENADU, 2nd Dec 2024**

## 3

# రూ. 21,250 కోట్ల రూపాయల నష్టం

**రాజస్థాన్‌లోని అదానీ ప్లాంట్ల నుంచి 7 వేల మెగావాట్లు కొంటే రాష్ట్రానికి వచ్చే నష్టం ఇదీ..**

- మార్కెట్‌లో యూనిట్ విద్యుత్ రూ.1.99కి వస్తున్నప్పుడు.. అదానీ నుంచి సెకి ద్వారా రూ.2.49కి కొనడం వల్ల ప్రతి యూనిట్‌పై పడే అదనపు భారం 50 పైసలు. ఏటా 1,700 కోట్ల యూనిట్ల విద్యుత్‌పై రూ.850 కోట్ల చొప్పున, పాతికేళ్లలో పడే అదనపు భారం రూ.21,250 కోట్లు. జగన్ ప్రభుత్వం 2021 డిసెంబరులో సెకితో ఒప్పందం చేసుకోకుండా, మన రాష్ట్రంలోనే ప్లాంట్ల ఏర్పాటుకు టెండర్లు పిలిస్తే.. తక్కువ ధరకే విద్యుత్ సరఫరాకు పలు సంస్థలు పోటీ పడేవేమో! గుజరాత్ వంటి రాష్ట్రాల్లో అదే సమయంలో యూనిట్‌కు రూ.1.99కే టెండర్లు ఖరారయ్యాయి.
- ఒక్కో మెగావాట్‌కు రూ.42 లక్షల చొప్పున 7వేల మెగావాట్లకు డెవలపర్లు చెల్లించే రూ.2,940 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కోల్పోతుంది. బదులుగా రాజస్థాన్ లాభపడుతుంది.
- సౌర విద్యుత్ ప్రాజెక్టులు నెలకొల్పేందుకు మెగావాట్‌కు రూ.4 కోట్లు ఖర్చవుతుంది. ఆ మొత్తంపై రాష్ట్రానికి 7 శాతం వరకు జీఎస్టీ వస్తుంది. అంటే ఇక్కడ ప్రాజెక్టులు ఏర్పాటు చేయకపోవడం వల్ల మెగావాట్‌కు రూ.28 లక్షల చొప్పున మొత్తం రూ.1,960 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కోల్పోతుంది.
- సోలార్ పార్కులలో మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్రం మెగావాట్‌కు రూ.20 లక్షలు గ్రాంటుగా ఇస్తుంది. 7 వేల మెగావాట్ల ప్లాంట్లు మన రాష్ట్రంలో ఏర్పాటైతే రూ.1,400 కోట్లు కేంద్రం నుంచి గ్రాంట్‌గా వచ్చేది.
- బయటి రాష్ట్రాల నుంచి విద్యుత్ తీసుకోవడం వల్ల అంతర్రాష్ట్ర విద్యుత్ సరఫరా నష్టాలు 3 శాతం మనమే భరించాలి. అది మెగావాట్‌కు రూ.20 లక్షలు ఉంటుందని అంచనా. 7 వేల మెగావాట్లకు ఏడాదికి రూ.1,400 కోట్లు అవుతుంది. పాతికేళ్లలో రూ.35,000 కోట్ల అదనపు భారం పడుతుంది.
- ఛేంజ్ ఆఫ్ లా నిబంధన కింద సోలార్ ప్యానళ్లపై విధించే బేసిక్ కస్టమ్స్ డ్యూటీ (బీసీడీ) 40 శాతం విద్యుత్ కొనుగోలుదారే భరించాలి. దీనికి మెగావాట్‌కు సుమారు రూ.50 లక్షల చొప్పున రాష్ట్రంపై పడే భారం రూ.3,500 కోట్లు.

EENADU, 2nd Dec 2024

4

# రూ. 35,000 కోట్ల అదనపు భారం.

**రాజస్థాన్‌లోని అదానీ ప్లాంట్ల నుంచి 7 వేల మెగావాట్లు కొంటే రాష్ట్రానికి వచ్చే నష్టం ఇదీ..**

- మార్కెట్‌లో యూనిట్ విద్యుత్ రూ. 1.99కి వస్తున్నప్పుడు.. అదానీ నుంచి సెకి ద్వారా రూ. 2.49కి కొనడం వల్ల ప్రతి యూనిట్‌పై పడే అదనపు భారం 50 పైసలు. ఏటా 1,700 కోట్ల యూనిట్ల విద్యుత్‌పై రూ. 850 కోట్ల చొప్పున, పాతికేళ్లలో పడే అదనపు భారం రూ. 21,250 కోట్లు. జగన్ ప్రభుత్వం 2021 డిసెంబరులో సెకితో ఒప్పందం చేసుకోకుండా, మన రాష్ట్రంలోనే ప్లాంట్ల ఏర్పాటుకు టెండర్లు పిలిస్తే.. తక్కువ ధరకే విద్యుత్ సరఫరాకు పలు సంస్థలు పోటీ పడేవేమో! గుజరాత్ వంటి రాష్ట్రాల్లో అదే సమయంలో యూనిట్‌కు రూ. 1.99కే టెండర్లు ఖరారయ్యాయి.
- ఒక్కో మెగావాట్‌కు రూ. 42 లక్షల చొప్పున 7వేల మెగావాట్లకు డెవలపర్లు చెల్లించే రూ. 2,940 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కోల్పోతుంది. బదులుగా రాజస్థాన్ లాభపడుతుంది.
- సౌర విద్యుత్ ప్రాజెక్టులు నెలకొల్పేందుకు మెగావాట్‌కు రూ. 4 కోట్లు ఖర్చవుతుంది. ఆ మొత్తంపై రాష్ట్రానికి 7 శాతం వరకు జీఎస్టీ వస్తుంది. అంటే ఇక్కడ ప్రాజెక్టులు ఏర్పాటు చేయకపోవడం వల్ల మెగావాట్‌కు రూ. 28 లక్షల చొప్పున మొత్తం రూ. 1,960 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కోల్పోతుంది.
- సోలార్ పార్కులలో మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్రం మెగావాట్‌కు రూ. 20 లక్షలు గ్రాంటుగా ఇస్తుంది. 7 వేల మెగావాట్ల ప్లాంట్లు మన రాష్ట్రంలో ఏర్పాటైతే రూ. 1,400 కోట్లు కేంద్రం నుంచి గ్రాంట్‌గా వచ్చేది.
- బయటి రాష్ట్రాల నుంచి విద్యుత్ తీసుకోవడం వల్ల అంతర్రాష్ట్ర విద్యుత్ సరఫరా నష్టాలు 3 శాతం మనమే భరించాలి. అది మెగావాట్‌కు రూ. 20 లక్షలు ఉంటుందని అంచనా. 7 వేల మెగావాట్లకు ఏడాదికి రూ. 1,400 కోట్లు అవుతుంది. పాతికేళ్లలో రూ. 35,000 కోట్ల అదనపు భారం పడుతుంది.
- ఛేంజ్ ఆఫ్ లా నిబంధన కింద సోలార్ ప్యానళ్లపై విధించే బేసిక్ కస్టమ్స్ డ్యూటీ (బీసీడీ) 40 శాతం విద్యుత్ కొనుగోలుదారే భరించాలి. దీనికి మెగావాట్‌కు సుమారు రూ. 50 లక్షల చొప్పున రాష్ట్రంపై పడే భారం రూ. 3,500 కోట్లు.

## 5

# పయ్యావుల కేశవ్ హై కోర్టు పిల్

**HIGH COURT OF JUDICATURE OF ANDHRA PRADESH**
**AT AMARAVATHI**

**WP (PIL) No. 76 of 2022**

**Between:**

Shri Payyavula Keshav,
S/o. Payyavula Venkata Narayana,
Occ: Member of Legislative Assembly cum
Chairman Public Accounts Committee (PAC),
Aged about 57 Years, R/o.D.No.1-35,
Pedda Kowkuntla Village, Uravakonda Mandal,
Ananthapuram District, Andhra Pradesh,
Aadhar Number-309026068364, Phone No:9848032984 ......Petitioner

And:

1. Union of India
(Through Ministry of Power, Government of India)
Shram Shakti Bhavan, Rafi Mark, New Delhi - 110 001

2. Union of India
(Through Ministry of New and Renewable Energy,
Government of India), Block -14, CGO Complex,
Lodhi Road, New Delhi - 110 001

3. Solar Energy Corporation of India Limited
6th floor, Plate-B, NBCC Office Block Tower - 2,
East Kidwai Nagar, New Delhi - 110 023

4. The State of Andhra Pradesh
Rep. By its Principal Secretary, Energy Department,
A.P. Secretariat, Velagapudi, Andhra Pradesh - 522503

5. The Andhra Pradesh Green Energy Corporation Limited
Flat no. 401 & 402, 4th floor, Garuda Enclave,
Beside TG Plaza, Village Tadepalli,
District Guntur, Andhra Pradesh - 522 501

6. Southern Power Distribution Company of Andhra Pradesh Limited
Rep. By its Chairman and Managing Director
D. No. 19-13-65/A, Srinivasapuram,
Tiruchanoor Road, Tirupati - 517 503

7. Eastern Power Distribution Company of Andhra Pradesh Limited
Rep. By its Chairman and Managing Director
P&T Colony, Seethammadhara,
Visakhapatnam, Andhra Pradesh 530013

5

# Illegal, arbitrary

4

8. Central Power Distribution Company of Andhra Pradesh Limited
Corporate Office Beside Govt. Polytechnic,
ITI Road, Vijayawada, Krishna, Andhra Pradesh- 520008

9. Central Electricity Regulatory Commission
Rep. By its Chairperson
3rd & 4th Floor, Chanderlok Building,
36, Janpath, New Delhi - 110001

10. Andhra Pradesh Electricity Regulatory Commission
Rep. By its Secretary
11-4-660, 4th Floor, Singareni Bhavan,
Red Hills Road, Khairatabad. ...Respondents


The address for service on the above named Petitioners is that of their counsel N.SAI PHANINDRA KUMAR (19406) Advocate, Flat No.1408, Pallava Block, Manjeera Monarch, Mangalagiri Bypass Road, Mangalagiri, Guntur District-522503. Andhra Pradesh

In the circumstances and for the reasons stated above, it is prayed this Hon'ble Court may be pleased to issue a Writ, Order or Direction more in the nature of the Mandamus: **(i)** Setting aside the Order dated 02.04.2022 issued by Ld. CERC in Petition no. 286/AT/2021; **(ii)** Declaring that the letters dated 14.08.2019, 09.10.2019, 21.10.2019 and 22.05.2020 issued by MNRE do not qualify as modifications/clarifications to the Guidelines; **(iii)** Setting aside Order dated 11.11.2021 of the Ld. APERC granting approval for interim procurement of 7000 MW renewable power under the Impugned RfS bearing number SECI/C&P/RfS/2GW MANUFACTURING /P-3/R1/062019 dated 25.06.2019. **(iv)** Declaring that the Impugned RfS is contrary to Electricity Act, 2003 and set aside the said Impugned RfS bearing number SECI/C&P/RfS/2GW MANUFACTURING/P-3/R1/062019 dated 25.06.2019; **(v)** Declaring the decision of the State Cabinet being part of the Respondent no. 4 to accept the offer made by Respondent no. 3 vide its letter dated 15.09.2021 as illegal, arbitrary and non-est in law; **(vi)** And pass such other writs, orders, directions as this Hon'ble Court may deem fit and proper in the interest of justice.

Amaravathi
DATE: 20.04.2022

N Phani
Counsel for the Petitioner

# యూనిట్ కి రూ. 3.50 నుంచి 4.50. రూ. 1.2 లక్షల కోట్ల నష్టం



అదానీ కరెంటుతో..

## లక్షా 20 వేల కోట్ల

# భారం!

అది ఉత్పత్తి చేసేది రాజస్థాన్‌లో..

మనకు వచ్చేసరికి యూనిట్ **4.50**

**ధర రూ.2కే దిగిపోతుంటే**
**ఇంత రేటుతో ఎందుకు కొనాలి?**

**2.49కే వస్తుందన్నది అసత్యం**

**అదానీ కరెంటు ధర ఎక్కువనే**
**దేశంలో ఏ రాష్ట్రమూ తీసుకోలేదు**

**సెప్టెంబరు 15న సెకీ లేఖ రాస్తే**
**మర్నాడే ప్రభుత్వం ఆమోదించేసింది**

**రైతుల స్కీం కాదు.. అదానీ కోసం స్కాం**

**టీడీపీ నేత పయ్యావుల కేశవ్ ఫైర్**

అమరావతి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): అదానీ కంపెనీ నుంచి రాష్ట్రప్రభుత్వం తీసుకోవాలని నిర్ణయించిన 9 వేల మెగావాట్ల సౌర విద్యుత్ వల్ల రాష్ట్రంపై అదనంగా రూ.లక్షా ఇరవై వేల కోట్ల భారం పడుతుందని టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే, అసెంబ్లీ ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ పయ్యావుల కేశవ్ ఆరోపించారు. ఈ విద్యుత్ యూనిట్‌కు రూ.2.49కే వస్తుందని జగన్ సర్కారు చెబుతున్న మాట అసత్యమని, రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలకు ఇది చేరేసరికి యూనిట్ ధర రూ.3.50 నుంచి రూ.4.50 అవుతుందని చెప్పారు. ఇది రైతుల కోసం పెట్టిన ఉచిత విద్యుత్ స్కీం అమలుకు కొంటున్నది కాదని.. అదానీ కోసం ప్రభుత్వం చేస్తున్న స్కామని దుయ్యబట్టారు. ఓపక్క సౌర విద్యుత్ ధర యూనిట్ రూ.2లోపే దిగిపోతున్న ఈ సమయంలో ఇంత ఎక్కువ దర పెట్టి అదానీల కరెంటు కొనాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. ఆయన శుక్రవారమిక్కడ టీడీపీ కేంద్ర

మిగతా 12వ పేజీలో...

# రూ. 1750 కోట్ల లంచం కోర్టు అఫిడవిట్



government entities to enter into PSAs with SECI for the purchase of 7,000 MW of power capacity. Adani Green records and later statements by Adani Green executives to the Azure Chairman indicated that the Andhra Pradesh bribe payment was approximately $200 million. Shortly after these meetings Andhra Pradesh agreed in principle to execute a PSA with SECI that would directly benefit Adani Green and Azure.

53. Within weeks, the Andhra Pradesh government was quoted as saying, "[i]n the Cabinet meeting held last month, it was decided to accept SECI's offer. After deliberation, the State decided to tap 7,000 MW in the first phase."

54. In other words, the "incentives" worked. A contemporaneous Adani Green record lists particular Indian states (Odisha, [Jammu and Kashmir], Tamil Nadu, Chhattisgarh, Maharashtra, Kerala, [Andhra Pradesh], and Bihar) and the accompanying amount of power to be purchased by the respective states from SECI. The same record lists, for each state, the amount of a bribe to be paid and, in some cases, the recipient. For example, Andhra Pradesh negotiated to purchase 7,000 MW of power from SECI under a PSA. As part of that agreement—and consistent with what was communicated to Azure executives during in-person meetings in Ahmedabad—the rate of 25 lakh (or "25L," with one lakh equal to 100,000 rupees) per megawatt was used to calculate the amounts promised or paid to officials in Andhra Pradesh. That is, 7,000 megawatts multiplied by 25 lakh, which equals 17.5 billion rupees, or 1,750 crore (a multiple of ten billion rupees)—i.e., more than $200 million. As the record indicates, these Andhra Pradesh officials included the Chief Minister (or "CM").

55. Once it gathered steam, the Bribery Scheme worked quickly and effectively. Between July 22, 2021, and December 1, 2021, SECI entered into PSAs with DISCOMs in Odisha, Chhattisgarh, Tamil Nadu, and Andhra Pradesh. In later meetings in the spring and

8

# రాయిటర్స్ 1వ ఫైల్లు



Learn more about LSEG

Reuters My News

## Adani deal under bribery scrutiny was approved against officials' advice

By **Sarita Chaganti Singh** and **Sudarshan Varadhan**

December 18, 2024 12:34 PM GMT+5:30 · Updated 5 days ago



[1/4] Rotors of power-generating windmill turbines of Adani Green Energy are kept for transportation in a stockyard at Ahmedabad-Narayan Sarovar state highway near Nakhatrana village in the western state... Purchase Licensing Rights Read more

Summary Companies

- Indian state's cabinet overruled advice that Adani deal was not good value
- State's finance officials said solar costs likely to keep dropping and state had bargaining power
- Regulatory approval for Adani procurement deal came very fast - experts
- Additional costs, taxes to make deal pricier than contract indicates, officials say

NEW DELHI/SINGAPORE, Dec 17 (Reuters) - The approach from the Solar Energy Corporation of India (SECI) on Sept. 15, 2021 came out of the blue. The federal agency, tasked with developing the solar sector, wanted to know if the southeastern state of Andhra Pradesh would like to sign India's largest renewables contract.

Two years earlier, Andhra Pradesh's energy regulator had said in a 10-year forecast the state had no short-term need for solar power, and should focus on other renewables that could provide 24-hour energy.

But just a day after SECI approached the state government, the 26-member state cabinet led by Chief Minister YS Jagan Mohan Reddy gave the deal its preliminary approval, according to cabinet records seen by Reuters.

While SECI's Sept. 15 letter did not name the energy supplier, it was publicly known at the time that the federal agency had only contracted with two suppliers, the larger of which was controlled by billionaire Gautam Adani, according to past statements from the two companies.

By Nov. 11, the state government had secured the nod from the energy regulator. On Dec. 1, state authorities signed a procurement agreement with SECI for the deal, which could eventually be worth over $490 million annually.

As much as 97% of that will go to Adani Green, the renewables unit of the billionaire's Adani Group conglomerate, according to documents related to the agreement, reviewed by Reuters.

The news agency spoke to a former state power regulator and an energy legal expert who said the 57 days between SECI's approach to the state government and regulatory approval from the Andhra Pradesh Electricity Regulatory Commission (APERC) for the 7,000 megawatt deal was unusually fast, although timeframes for such deals can vary.

The solar deal is now under scrutiny by U.S. prosecutors, who indicted Adani and seven other executives in November for alleged involvement in a bribery and securities fraud scheme involving several Indian states and one territory.

U.S. prosecutors allege that $228 million was offered to an unnamed Andhra Pradesh official by the defendants to direct the state's electricity distribution companies to purchase the solar power supplied to SECI by Adani Green.

Reuters reviewed 19 state government documents, many of them previously unreported, and interviewed more than two dozen state and federal officials about the deal, as well as independent energy and legal professionals. Most of the people spoke on condition of anonymity due to the sensitivity of the matter.

Together they provide a picture of how political leaders overruled advice from finance and energy officials in order to approve the massive Adani deal. Some officials have publicly described the contract as likely to strain the state's coffers, potentially leaving taxpayers on the hook for thousands of megawatts of energy that Andhra Pradesh does not need.

Adani Green did not respond to Reuters' questions about the alleged corruption nor the speed of the approval process. Adani Group has previously called the allegations "baseless."

SECI told Reuters in a statement it was up to states and their regulators to decide how much power to purchase. It declined to answer other questions.

The office of Reddy, who was not named in the U.S. indictment and lost power in an election this year, referred Reuters to a Nov. 28 statement in which he denied being bribed and justified the deal on grounds it provided free power to farmers. Reddy's office declined to answer other questions.

A spokesperson for Reddy's party said after this story was published that state energy officials had thoroughly analysed the contract. The official said Andhra Pradesh had signed a good deal because solar prices had not fallen significantly since 2021.

APERC, which regulates the state's power sector and was responsible for due diligence on the deal, did not respond to repeated requests for comment on its processes and the U.S. allegations.

The current state government also did not respond to requests for comment.

**DUE DILIGENCE**

For most of Sept. 15, 2021 then-energy minister Balineni Srinivasa Reddy was unaware of any potential solar deal, he told Reuters.

But late that night, he received a call from a person in his office, whom he did not identify, about a proposal that required his signature for discussion in cabinet the next day, said Srinivasa Reddy, who joined a rival party this year.

"Never before" had he been so rushed to approve files, he said, and he was not given "details or time to study the matter."

Srinivasa Reddy said he signed off after being assured by a senior official at his department, whom he also did not identify, that the contracting party was SECI. He said he had "no idea the supplier was Adani."

Srikant Nagulapalli, who declined to comment, was then the top civil servant in Srinivasa Reddy's department. Reuters could not establish if Reddy consulted him or if he provided assurances about the deal.

The next day, cabinet approved the deal "in principle," according to minutes from the cabinet meeting, allowing the regulatory process to be fast-tracked.

On Oct. 21, the Andhra Pradesh Power Coordination Committee (APPCC) - which had been tasked with studying the deal after the preliminary approval - filed a report recommending the deal.

The committee was established by the state government to coordinate between state-owned distribution companies; its members include the state's top energy official and company executives.

Seven days later, the Andhra Pradesh cabinet officially committed to procuring 7,000 megawatts from SECI.

In doing so, it overrode advice from officials at the finance and energy departments that the contract did not represent good value.

On Oct. 28 - the same day as the cabinet meeting that approved the deal but before the greenlight was given - the finance department made a submission to the cabinet stating there was an industry trend of falling solar prices and that future agreements would likely be cheaper, according to cabinet minutes.

It said Andhra Pradesh had leverage because the government was the buyer, offering the supplier security that a default would be unlikely.

Timeline of Adani solar deal under bribery scrutiny

The treasury also questioned the duration of the 25-year contract, especially since supply was scheduled to start only in 2024, according to the minutes. The treasury said it believed costs could continue to fall in the period between agreeing the contract and power being supplied.

The energy department endorsed the treasury's advice.

The records of the cabinet deliberations do not document any discussion about the finance and energy departments' concerns beyond a statement in the minutes that the cabinet was "duly overruling the finance remark."

Andhra Pradesh will pay 2.49 rupees per kilowatt-hour when the solar power comes online, according to the agreement.

An Adani Green spokesperson told Reuters that supply would be delayed beyond 2024, citing delays in "grid availability."

However, an analysis released by the office of Chief Minister N. Chandrababu Naidu - who ousted Reddy's government in elections this year - found the state would likely have to pay more, because the contract did not account for certain taxes and duties that are typically included in such calculations.

A state official familiar with the matter said Andhra Pradesh is likely to pay as much as 23% over the price it agreed in the Adani contract once the taxes and duties are included.

Andhra Pradesh is now seeking to suspend the deal due to the indictment of Gautam Adani. A decision could come by year-end, an official told Reuters.

If the Adani deal goes ahead, the state treasury will be directly on the hook for solar bills running hundreds of millions of dollars annually, according to Reuters' review of contract documents. Annual payments to Adani once the power supply is fully operational will be roughly equal to state spending on social security and nutrition programs for the previous fiscal year.

($1 = 84.8380 Indian rupees)

> Get the latest news from India and how it matters to the world with the Reuters India File newsletter. Sign up here.

Reporting by Sarita Chaganti Singh in New Delhi and Sudarshan Varadhan in Singapore; Editing by Aftab Ahmed and Katerina Ang

Our Standards: The Thomson Reuters Trust Principles.

Suggested Topics:

Climate & Energy | Regulatory Oversight | Governance | Grid & Infrastructure | Solar

Purchase Licensing Rights

**Sudarshan Varadhan**
Thomson Reuters

Sudarshan currently reports on the evolving energy landscape in Asia, as the region tries to strike a balance between ensuring reliable electricity supply and fighting climate change. In his previous avatar, he reported on sanctions-era global trade, human rights violations, labor movements, environmental offences and natural disasters in India for six years. During his nine years as a Reuters correspondent, he has attempted to lend a global perspective to small-town issues.

**Read Next**

## ౨

# శ్రీలంక, కెన్యా ఒప్పందాలు రద్దు




RNI No. : MAHENG/2020/79535 Daily Sprouts is listed in the DGIPR advertisement list of the Government of Maharashtra sproutsnews.com epaper.sproutsnews.com

**Sprouts**™

Vol. No.05 Issue: 85 Mumbai English Daily Mumbai's Most Discussed Newspaper! Sunday, January 26, 2024 Pages: 8 Price: ₹ 5


## Sri Lanka Cancels Power Purchase Agreement with Adani Green Energy Limited

### U.S. Corruption Allegations Trigger Project Annulment


Unmesh Gujarathi
sproutsnews.com
9322755098


The Sri Lankan government has annulled the Power Purchase Agreement (PPA) with Adani Green Energy Limited. This decision follows allegations of corruption against the Adani Group by U.S. authorities. In May 2024, Sri Lanka's previous administration had approved a $442 million investment for a 484 MW wind energy project. The project aimed to establish wind power plants in the Mannar and Pooneryn regions.

**Reason for Cancellation**

According to a senior official from Sri Lanka's Ministry of Power and Energy, the agreement has been revoked, although the project itself is not entirely shelved. The government is now forming a committee to review the project.

The agreement faced opposition from several activists, who claimed that smaller energy providers were willing to supply electricity at significantly lower prices compared to the Adani Group.

**Adani Group's Response**

The Adani Group has denied reports of the project's cancellation. Speaking to Sprouts, a spokesperson for the group stated, "This project has not been terminated. The Sri Lankan government is reviewing the tariff, which is a routine process." The group also reiterated its commitment to investing $1 billion in Sri Lanka's green energy sector.

**Previous Controversies and Corruption Allegations**

This is not the first controversy surrounding the project. In 2022, the award of the project to the Adani Group without a formal bidding process led to widespread protests in Sri Lanka. More recently, U.S. officials accused the Adani Group of offering bribes to secure green energy projects.

**International Impact**

Following this decision, countries like Bangladesh and Kenya have also begun reviewing their projects with the Adani Group, signaling potential global repercussions.

- Sprouts, a leading and highly discussed newspaper in Mumbai, stands firmly with its readers. Our team consistently exposes the misdeeds of fraudster Gautam Adani without bowing to pressure or favor. Stay informed—read Sprouts daily.
- These changes make the article slightly more concise and polished. Let me know if further edits are needed!

# Adani Group : అదానీకి శ్రీలంక సర్కారు షాక్!

ABN , Publish Date - Jan 25 , 2025 | 05:25 AM

విద్యుత్ కొనుగోలు ఒప్పందానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ఉన్నతాధికారులకు భారీగా లంచాలు ముట్టజెప్పిందన్న ఆరోపణలపై అమెరికాలో దర్యాప్తు ఎదుర్కొంటున్న అదానీ గ్రూప్‌నకు తాజాగా మరో షాక్



## విద్యుత్ కొనుగోలు ఒప్పందం రద్దు?

**న్యూఢిల్లీ:** విద్యుత్ కొనుగోలు ఒప్పందానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ఉన్నతాధికారులకు భారీగా లంచాలు ముట్టజెప్పిందన్న ఆరోపణలపై అమెరికాలో దర్యాప్తు ఎదుర్కొంటున్న అదానీ గ్రూప్‌నకు తాజాగా మరో షాక్ తగిలింది. ఆ ఆరోపణల నేపథ్యంలో శ్రీలంక కూడా తమ దేశంలో అదానీ గ్రీన్ ఎనర్జీ నిర్మిస్తున్న పవన విద్యుత్ ప్రాజెక్టులపై దర్యాప్తు ప్రారంభించినట్లు అంతర్జాతీయ న్యూస్ ఏజెన్సీ ఏఎఫ్‌పీ కథనం పేర్కొంది. అంతేకాదు, గత ఏడాది మే నెలలో అదానీ గ్రీన్ ఎనర్జీతో కుదుర్చుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని శ్రీలంక ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిందని, ఆ దేశ విద్యుత్ శాఖ ఉన్నతాధికారి ఈ విషయాన్ని ధ్రువీకరించారని తన కథనంలో వెల్లడించింది. శ్రీలంక ఉత్తర ప్రాంతంలోని మన్నార్, పూనెరిన్‌లో మొత్తం 484 మెగావాట్ల సామర్థ్యంతో కూడిన పవన విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణంతో పాటు ఆ ప్రాజెక్టుల నుంచి ఉత్పత్తి చేసే విద్యుత్‌ను 20 ఏళ్ల పాటు కొనుగోలు చేసేందుకు ఆ దేశ మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది.



standardmedia.co.ke

KENYA'S BOLD NEWSPAPER Friday, November 22, 2024 • No. 402144 • KSh 60 • TSh 1700 • USh 2700 @StandardKenya

# The Standard

# Adani deals crumble

**WHEN IT RAINS...** Adani has been synonymous with secretive contracts that reek of impropriety. For months, including yesterday morning, government officials have fallen over themselves defending the multi-billion agreements. However, after the US indicted the billionaire owner of the company, President Ruto during his second State of The Nation Address yesterday said enough is enough and cancelled the JKIA and Ketraco deals. The question now is: What are the implications of the cancellations? PAGES 4, 6, 7 & 8

**TROUBLED BILLIONAIRE**

**CHARGES AND ALLEGATIONS.**

- Gautam Adani accused of orchestrating a **$250m (Sh32b) bribery scheme to secure $2b (Sh260b)** Indian government contracts.
- US prosecutors allege officials were bribed to benefit Adani Green Energy and concealed through false statements.
- The US investigation, **initiated in 2022**, claims obstruction and misleading of international investors.

**IMPACT**

- His Kenyan deals have been cancelled and the government is seeking other strategic partners for JKIA and Ketraco power lines deal
- Adani Enterprises shares dropped by 22 per cent, with other group companies also declining.

**SH95B**

**COST** of 30-year Ketraco deal signed on October 9 with Adani Energy Solutions to finance, develop, operate and maintain transmission lines.

## Building a nation on resilience

**KEY HIGHLIGHTS**

1 **Economic Situation.**

- Inherited a dire economic situation: high debt, inflation, and food insecurity.

**Measures implemented to stabilise the economy:**

- Exchange rate strengthened by 20 per cent.
- Inflation reduced to 2.7 per cent, the lowest in 17 years.
- Growth in foreign exchange reserves and tax revenues.
- Improved agricultural productivity through subsidised fertiliser and support for farmers.

2 **Food Security.** Increased maize, sugar and dairy production through subsidies and policy reforms.

**CHALLENGES ACKNOWLEDGED**

1 **Persistent hardships** for citizens, especially in daily living costs and job creation.

- Difficult choices made to stabilise the economy without excessive borrowing.

2 **Outlook**

- Promising economic trajectory with continued focus on reforms in agriculture, education and healthcare.
- Call for collective effort to sustain progress.

3 **Gender-Based Violence**

- President condemns increasing cases of gender-based violence, particularly murders of women by men.

President Ruto delivers his State of the Nation Address at Parliament Buildings, Nairobi, yesterday. **Pages 2, 3 & 4** [Elvis Ogina,Standard]

PULSE
SCAN ME
FOR ALL YOUR MAGAZINE STORIES AND MUCH MORE
www.standardmedia.co.ke

SportPesa
MEGA JACKPOT, OVER
KSH. 390 MILLI NI YAKO?
PLAY NOW
KE.SPORTPESA.COM

## ౨

# బాంగ్లాదేశ్ రద్దు చేసే ఆలోచన



## Bangladesh: Writ Petition Seeks Review Or Cancellation Of Power Deals With Adani Group

By Navalsang Parmar (Dhaka)



In Bangladesh, a writ petition was filed with the High Court (HC) seeking review or cancellation of all electricity deals with Adani Group. A Supreme Court lawyer Barrister M Abdul Qaiyum lodged the petition in the public interest with the concerned section of the HC on Wednesday. A High Court bench may hold a hearing next Sunday, said the writ petitioner.

Earlier on November 6, the lawyer sent a legal notice to the chairman of Bangladesh Power Development Board (BPDB) and the secretary to

10

# Feb 18 2025న, US SEC కోర్టుకి సమర్పించిన పత్రం


UNITED STATES
SECURITIES AND EXCHANGE COMMISSION
100 PEARL STREET, SUITE 20-100
NEW YORK, NY 10004-2616

NEW YORK
REGIONAL OFFICE


February 18, 2025

**VIA ECF**
The Honorable Nicholas G. Garaufis
United States District Court
Eastern District of New York
225 Cadman Plaza East, 1426 South
Brooklyn, New York 11201

**Re:** ***SEC v. Adani, et al.*, 24-cv-08080-NGG (E.D.N.Y.)**

Dear Judge Garaufis:

Plaintiff Securities and Exchange Commission ("SEC") respectfully submits this status update regarding its efforts to serve its Complaint on Defendants Gautam Adani and Sagar Adani (collectively, "Defendants"). Defendants are located in India, and the SEC's efforts to serve them there are ongoing, including through a request for assistance to the Indian authorities to effect service under the Hague Service Convention for Service Abroad of Judicial and Extrajudicial Documents in Civil or Commercial Matters ("Hague Service Convention").

The SEC filed its Complaint on November 20, 2024, alleging that Defendants violated the antifraud provisions of the federal securities laws by knowingly or recklessly making false and misleading representations concerning Adani Green Energy Ltd. ("Adani Green") in connection with a September 2021 debt offering by Adani Green. In a related criminal case arising from many of the same alleged facts, the United States Attorney for the Eastern District of New York charged Defendants with, among other things, conspiracy and securities fraud. *See United States v. Adani, et al.*, 24-cv-433-NGG (E.D.N.Y.).

Because Defendants are located in a foreign country, Rule 4(f) of the Federal Rules of Civil Procedure ("FRCP") governs service of the Summons and Complaint. FRCP 4(f) contains no set time limit for service, and the SEC may serve Defendants "by any internationally agreed means of service that is reasonably calculated to give notice," *see* FRCP 4(f)—such as the Hague Service Convention. *See Gurung v. Malhotra*, 279 F.R.D. 215, 218 (S.D.N.Y. 2011) (noting that service via the Hague Service Convention is one permissible means of serving defendants located in India). Since the filing of its Complaint, SEC staff has been working to serve Defendants in accordance with FRCP 4(f). SEC staff has contacted Defendants or their counsel (to the extent SEC staff is aware of such counsel) and has sent them Notices of Lawsuit and Requests for Waiver of Service of Summons, including copies of the Complaint. Additionally, under Article 5(a) of the Hague Service Convention, the SEC has requested assistance from India's Ministry of Law and Justice, the Central Authority for India under the Hague Service Convention. That process is ongoing, and the SEC will continue its efforts to serve Defendants